కరీంనగర్ సూర్య
www.suryaa.com
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 10 మార్చి 2024 | 10పేజీలు

# మహా జాతర సక్సెస్‌లో ‘ఆది‘ ముద్ర

- మూడు రోజులు ఆలయంలోనే పర్యవేక్షణ - భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనం

సూర్య వేములవాడ




(వివరాలు 2లో)

# రాజన్న మల్లోస్తాం

- ప్రశాంతంగా ముగిసిన మహాశివరాత్రి వేడుకలు
- మూడవరోజు కొనసాగిన భక్తులరద్దీ
- మహా జాతర విజయవంతం
- రెండ్రోజుల్లో ఆర్జిత సేవల ద్వారా రూ. 98.82 లక్షల ఆదాయం

సూర్య, వేములవాడ

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా మూడు రోజుల పాటు జరిగిన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. వివిధ రాష్ట్రాలు, వివిధ జిల్లాల నుంచి లక్షలాదిగాతరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. తమ మనోవాంఛ తీరాలని కోరుతూస్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులను చెల్లించుకున్నారు. స్వామివారి సన్నిధిలో ఉపవాసాలతో జాగారాలు చేసుకునిధర్మగుండంలో స్నానాలచరించి నైవేద్యం స్వీకరించి శివరాత్రి (మిగతా 2లో)



## కరీంనగర్‌లో నీటి ఎద్దడి ఉందని

# అపోహ సృష్టించే ప్రయత్నం చేయవద్దు

**రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

- తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేవు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్‌లో నీటి ఎద్దడి ఉందని ఒక అపోహ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాభావం వల్ల నీటిని పొదుపుగా వాడుకోవాలని చెబితే దానిని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వేసవి కాలం దృష్ట్యా తాగు మరియు సాగు నీటికి నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి రైతుల పంటలకు కూడా ఇబ్బందులు లేకుండా నీరు అధించాలని ఇప్పటికే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం సానుకూలంగా స్పందించారని తెలిపారు. తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని ఇప్పటికే శ్రీరాం సాగర్ నుండి 3 టిఏంసీల నీళ్ళు మిడ్ మానేరుకు చేరుకున్నాయని ప్రస్తుతం మిడ్ మనేరులో 12 టిఏంసీల వాటర్ ఉన్నాయని పేర్కొన్నారు.. ఏల్ఏండిలో ప్రస్తుతం 7.5 టిఏంసీల వాటర్ ఉన్నాయి. మిడ్ మానెరు నుండి ప్రస్తుతం సాగు నీరు కోసం నీటిని విడుదల చేస్తున్నామని ఏప్రిల్ 11 నుండి మిడ్ మానరు నుండి ఏల్ఏండికి తాగు నీటి కోసం 2 టిఏంసీ ల నీటి విడుదల ఉంటుందని అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి వివరించారు.ఇప్పటికీ కరీంనగర్ ఏల్ఏండి (మిగతా 2లో)

## అందరికి పథకాలంటూ

# కొందరికే పరిమితం చేస్తున్న కాంగ్రెస్

సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి

6 గ్యారంటీలను అందరికీ అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ కొందరికే పరిమితం చేస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.ప్రజాహిత యాత్రలో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండల కేంద్రంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీతాలివ్వడానికే పైసల్లేవని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను ఎట్లా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా రేషన్ కార్డు ప్రాతిపదికగా 6 గ్యారంటీలను అమలు చేయడం (వివరాలు 2లో)



- జీతాలివ్వడానికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవ్
- 6 గ్యారంటీలను ఎట్లా అమలు చేస్తారు?
- పంట నష్ట పోయిన రైతులను మోసం చేసిన కేసీఆర్
- కాంగ్రెస్‌లో ప్రధాని అభ్యర్థి ఎవరో ప్రకటించే దమ్ముందా?
- సాగునీటిని విడుదల చేయక పంటలు ఎండిపోతున్నాయ్
- గంగాధరలో ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

# నకిలీ సర్టిఫికేట్ల ముఠా గుట్టు రట్టు

- నలుగురు నిందితుల అరెస్ట్, ఇద్దరు పరారి
- భారీగా నకిలీ సర్టిఫికెట్లు, ల్యాప్ టాప్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్య జగిత్యాల ప్రతినిధి




జగిత్యాల జిల్లాలో నకిలీ సర్టిఫికెట్ల దందా నిర్వహిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాలో నలుగురిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి 395 వివిధ యూనివర్సిటీల కు చెందిన వివిధ కోర్సుల నకిలీ సర్టిఫికెట్లను, 25 వేల రూపాయల



నగదు, ఒక లాప్టాప్ ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు తరలించారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ నకిలీ సర్టిఫికెట్ల ముఠా అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామానికి (మిగతా 2లో)

# రాజన్న మళ్లోస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

వ్రతాన్ని నోముకున్నారు. ఆలయ ప్రాంగణం, గుడిచెరువులో, పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున భక్తులు జాగారాలు చేసుకున్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'శివార్చన' ఆద్యాంతం భక్తులను ఆకట్టుకుంది. వచ్చే ఏడాదిగా తిరిగివస్తామంటూ భక్తులు ఆలయ గోపురాలకు దండాలుపెడుతూ తమ సొంత ప్రాంతాలకు వెళ్లారు. గత మూడు రోజులుగా కొనసాగిన మహాశివరాత్రి జాతర వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

**మూడవరోజు కొనసాగిన భక్తులరద్దీ**

మహాశివరాత్రి పర్వదినాల్లో భాగంగా ఆదివారం రాజన్న క్షేత్రంలో పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులుతీరారు. ఆలయంలోనే గత రెండ్రోజులుగా బసచేసిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. జాగార వ్రతం సందర్భంగా ఉపవాసం వదిలి ప్రసాదాలు తీసుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు కల్యాణకట్టలో స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు. పట్టణంలోని బద్దిపోచమ్మ ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించుకునేందుకు భక్తులువరుసల్లో సుమారు మూడు గంటల పాటు వేచి ఉన్నారు. అమ్మవారిని దర్శించుకుని నైవేద్యం సమర్పించి ప్రత్యేక మొక్కులు పెట్టుకున్నారు. పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామివారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మళ్ళోచ్చే శివరాత్రికి వస్తామంటూ జానపదగేయాలు పాడుకుంటూ నెత్తిపై మూటలు పెట్టుకుని బస్టాండ్లవైపు వెళ్ళడంపట్టణంలో కనిపించింది. మహాశివరాత్రి వేడుకల సంద ర్భంగా రెండున్నర లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకు న్నట్లుగా ఆలయ అధికా రులు తెలిపారు. సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ కళావైభ వాన్ని చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. జాగరాల సందర్భంగా వేదిక ముందే భక్తులుజాగరణ చేశారు. తెల్లవార్లు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తులను కట్టిపడేసి ంది. పేరిణి తాండవ నృత్యం, ఒగ్గుడోలు, శివుడినాటకాలు, తదితర కార్యక్రమాలు ప్రత్యేక.. ఆకర్షణగా నిలిచాయి. చాలా మంది జాతరకు వచ్చిన వారు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. మహాశివరాత్రి వేడుకలు ప్రశాం తంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చు కున్నారు. గుడిచెరువు, ఆలయ పరిసరాల్లో పట్టణ పురపాలక సంఘం, ఆలయ పారిశుద్ధ్య కార్మికులు పరిశుభ్రత పనులుచేపట్టారు. మహాశివరాత్రి జాతర వేడుకల్లో వివిధ శాఖల అధికారులు సమన్వ యంతో కృషి చేశారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఈవో కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటన లో తెలిపారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా రాజన్న ఆలయ ఆర్జిత సేవల ద్వారా 7వ తేదీన రూ. 24,22,392 8వ తేదీన 74,06,600 ఆదాయం సమకూరింది. రెండు రోజుల్లో రూ. 98.82 లక్షల ఆదాయం చేకూరింది. హుండీ లెక్కింపు చేపట్టాల్సి ఉంది.

# నకిలీ సర్టిఫికేట్ల ముఠా గుట్టు రట్టు

(మొదటి పేజీ తరువాయి)

చెందిన కొడిదల మహేష్ అనే వ్యక్తి గల్ఫ్ దేశం వెళ్ళుటకు పాస్పోర్ట్ అవసరం ఉండగా దాని కొరకు అతనికి పదవ తరగతి సర్టిఫికెట్ అవసరం ఉండగా అతను తొమ్మిదవ తరగతి వరకే చదివినాడు. మహేష్ తనకు పాస్పోర్ట్ పొందుటకు పదవ తరగతి సర్టిఫికెట్ అవసరం ఉందని జైన గ్రామానికి చెందిన కొక్కరకని చంద్రయ్య అలియాస్ చందు కు తెలుపగ అతను తన దగ్గరి బందువు అయిన బత్తినోజు రజిత అను ఆమె నకిలీ సర్టిఫికెట్ లను ఇపిస్తుందని అని తెలుసుకొని కొక్కరకని చంద్రయ్య రజితకు ఫోన్ చేయగా తను నకిలీ సర్టిఫికెట్ ఇస్తాను దానికి 30 వేల రూపాయల ఖర్చు అవుతుందని సర్టిఫికెట్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు 28 రూపాయలకు బేరం కుదుర్చుకుంది. చంద్రయ్య మహేష్ యొక్క ఆధార్ కార్డు, పూర్తి వివరములు చంద్రయ్య తన ఫోన్ నెంబర్ ద్వారా రజిత ఫోన్ కి పంపి , చంద్రయ్య రజితకు తన ఫోన్ పే నుండి రజిత ఫోన్ పే అయిన కు 28000/- రూపాయలు పంపినాడు. 27 రోజుల తరువాత రజిత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్, రూల్ నెంబర్ 160097125873 గల నకిలీ ఓపెన్ ంసర్టిఫికేట్ ఇప్పించినది. మహేష్ ఈ సి.ఎన్.ఆర్, పాస్పోర్ట్ కొరకు అప్లై చేసుకోగా, SB హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు గారు పాస్ పోర్ట్ఎంక్వయిరీకి వెళ్ళగా ఎంక్వయిరీలో అట్టి సర్టిఫికేట్ నకిలీ అని తేలింది. ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లగా దీనిపై సీరియస్ గా స్పందించిన ఎస్పీ కేసు నమోదు చేసుకొని వెంటనే నిందితులని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు ఆదేశాల మేరకు దర్మపురి పోలీసులు Cr.No.64/2024 U/Sec. 420, 465, 468, 471, 109 r/w 34 IPC కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు కామెర ఏ బత్తినోజు రజిత మరియు బత్తినోజు శ్రావణ్ కుమార్ అనువారు బార్య భర్తలు వీరిద్దరూ ప్రైవేట్ జాబ్ చేయడం వలన వచ్చే డబ్బులు వారికి సరిపోయేవి కావు. ఎలాగైనా తొందరగా సులభంగా తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అనుకుం టున్న సమయం లో 2020 సం. లో జస్ట్ డయల్ లో రబీ రాయ్ అనునతను రజితకు పరిచయం అయినాడు. రబీ రాయ్ రజితకు ఫోన్ చేసి, మీరు డిగ్రీ చేయకున్న మీరు అనుకున్న డిగ్రీ సర్టిఫికేట్ మీరు అనుకున్న యూనివర్సిటీ నుండి నకిలీ సర్టిఫికేట్ తయారుచేసి ఇస్తాను. ఈ సర్టిఫికేట్ ఒరిజినల్ లాగానే ఉంటుంది. దీనిని ఎవ్వరూ గుర్తు పట్టలేరు. దీనికి 30,000/- రుపాయలు ఖర్చు అవుతాయని చెప్పగా వీరిద్దరూ సరేనని ఒప్పుకోని అప్పటి నుండి ఏవరైన వ్యక్తులు సర్టిఫికేట్ అవసరం ఉంటె వారి దగ్గర కి 30,000/-, ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ కి 30,000/-, డిగ్రీ సర్టిఫికేట్ కి 40,000/-, ఇంజనీరింగ్ సర్టిఫికేట్ కి 50 వేల నుండి 60 వేల రూపాయల డబ్బులు తీసుకొని వారియొక్క పేరు, వివరాలు, వారికి అవసరమైన డిగ్రీ సర్టిఫికేట్ వారు కోరుకున్నయూనివర్సిటీ నుండి కోరుకున్న సంవత్సరం మరియు ఆ వ్యక్తి ఫోటో వాట్సాప్ ద్వారా తెప్పించుకొని అట్టి వివరాలను రబీ రాయ్ బరహంపూర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం అనే వ్యక్తి యొక్క నెంబర్ కు రజితయొక్క వాట్సాప్ నెంబర్ నుండి పంపగా లక్ష్మీ రాయ్ కొరియర్ ద్వారా వీరు చెప్పిన అడ్రస్ కి నకిలీ సర్టిఫికేట్ తయారు చేసి కొరియర్ ద్వారా పంపుతాడు. సర్టిఫికేట్ లు వచ్చిన వెంటనే వీరు తీసుకున్న డబ్బులలో వీరు సగం తీసుకొని మిగతా సగం డబ్బులు రబీ రాయ్ తల్లి లక్ష్మీ రాయ్ అకౌంటు కి పంపేవారు. అలా ఈ మూడు మూడు సంవత్సరాలలో సుమారు 100 మందికి పైగా నకిలీ సర్టిఫికేట్ లు ఇప్పించారని తెలిపినారు. వీరు సందర్భాన్ని బట్టి ఒక్కో సర్టిఫికేట్ కి లక్షా ముప్పయి వేల రూపాయల వరకు తీసుకున్నారు. శనివారం ఉదయం నిందితులను జైన గ్రామం, ధర్మపురి మండలం, రాంనగర్ కరీంనగర్ లో వారి ఇంటి దగ్గర ఉండగా ధర్మపురి CI, రాం నరసింహా రెడ్డి, ధర్మపురి SI P. ఉదయ్ కుమార్, సిబ్బంది నిందితులను పట్టుకొని నిందితుల వద్ద సర్టిఫికేట్ లు ఎక్కడెక్కడ వాడారు, ఎంతమందికి ఇచ్చారు అనేది దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 15.41 లక్షల రూపాయలు రబీ రాయ్ కి రజిత ఫోన్ పే ద్వారా పంపినది. నిందితులను పట్టుకొని 395 నకిలీ సర్టిఫికేట్లని సీజ్ చేయడం లో చాక చక్యంగా వ్యవహరించిన జగిత్యాల DSP, రఘుచందర్, CCS ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ధర్మపురి CI రాం నరసింహా రెడ్డి, ధర్మపురి SI P. ఉదయ్ కుమార్, CCS SI నరేశ్ కుమార్, SB హెడ్ కానిస్టేబుల్ నర్సింగ రావు , కానిస్టేబుల్లు నవీన్ కుమార్ , రమేష్, .వేణు, CCS కానిస్టేబుల్ లు సిబ్బంది రమేష్, వినోద్ లను జగిత్యాల జిల్లా SP సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

# కరీంనగర్‌లో నీటి ఎద్దడి ఉందని అపోహ సృష్టించే ప్రయత్నం చేయవద్దు

(మొదటి పేజీ తరువాయి)

,మిడ్ మానేరు నుండి గ్రామాలకు అందే తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని ప్రస్తుతం మిడ్ మానేరు,ఎల్ఎండి లలో ఉన్న నీరు భవిష్యత్ తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు ఉండవన్నారు.. ఇప్పుడున్న నీరు జూలై 30 వరకు తాగు నీటికి లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు.. ఇప్పటికే ప్రాజెక్టులకు సంబంధించిన ఇరిగేషన్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 3 నెలల్లోనే మేమేదో నీటిని మొత్తం తోడేసినట్టు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని నీటి ఎద్దడి అపోహ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి తెలిపారు.. కరీంనగర్ ప్రజలకు ఎక్కడ కూడా నీటి కొరత రాకుండా చూసే బాధ్యత తమదని హామీ ఇచ్చారు.. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మాత్రమే కేవలం నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచిస్తున్నా మన్నారు.. నీటిని పోదుపుగా వాడుకోవడం పొరపాటు కాదని ఇప్పుడు నీటిని పొదుపుగా వాడుకుంటే వర్షాలు కురిసే వరకు కూడా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ లో తాగు నీటికి ఇబ్బందులు ఉండకుండా చూడాలని పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియతో పాటు ఇరిగేషన్ అధికారులకు , మున్సిపాలిటీ అధికారులకు, నీటి పంపింగ్ విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి ,మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు.

# మహా జాతర సక్సెస్‌లో 'ఆది' ముద్ర

**- మూడు రోజులు ఆలయంలోనే పర్యవేక్షణ**

**- ప్రతి క్షణం ఏర్పాట్లపై ఆరా**

**- భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనం**

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మహా శివరాత్రి జాతర వేడుకల విజయవంతంలో లోకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముద్ర స్పష్టంగా కనిపించింది. గతంలో పలుమార్లు ఆలయ పాలక మండలి అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఈసారి జాతరలో కనిపించింది. మహా శివరాత్రి జాతర ఏర్పాట్ల నుంచి వాటి అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎమ్మెల్యే సూచనలతో విఐపిల దర్శనంతో సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ అభివృద్ధిపై ఇప్పటికే పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించగా నిధులు మంజూరు చేశారు. మహాశివరాత్రి జాతర వేడుకలకు ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా హాజరు కాలేదు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి జాతరకు ఆహ్వానించగా ఆయన పర్యటన ఖరారు అయ్యింది. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది. భక్తులకు ఉచిత అల్పాహారం అన్నదానం మంచినీటి సరఫరాలు ప్రత్యేక దృష్టి పెట్టి విరివిగా ఏర్పాటు చేశారు. నిత్యం ఉన్నతాధికారులతో సమీక్షించారు. చివరి భక్తుడి వరకు దర్శనం కల్పించాలని ఆలయ అధికారులకు సూచించారు. గతంలో పట్టు వస్త్ర సమర్పణ శివరాత్రి రోజున జరిగేది. ఈసారి మాత్రం ఒకరోజు ముందుగానే ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆది శ్రీనివాస్ సూచనలతో ముందస్తు నిర్వహించడంతో సామాన్య భక్తులకు దర్శనం సాఫీగా కొనసాగింది. మహా జాతరలో పాలుపంచుకున్న అధికారులకు, సేవకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# అందరికి పథకాలంటూ కొందరికే పరిమితం చేస్తున్న కాంగ్రెస్

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**

6 గ్యారంటీలను అందరికీ అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ కొందరికే పరిమితం చేస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.ప్రజాహిత యాత్రలో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండల కేంద్రంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీతాలివ్వడానికే పైసల్లేవని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను ఎట్లా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా రేషన్ కార్డు ప్రాతిపదికగా 6 గ్యారంటీలను అమలు చేయడం విడ్డూరమని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పలేని దుస్థితి నెలకొందన్నారు. చొప్పదండి సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సాగు నీటిని విడుదల చేయకపోవడంతో చాలా చర్లో రైతులు పండించిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే ప్రభుత్వం సాగునీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాముడి గుడి కడతారని ఎప్పుడైనా అనుకున్నారా? రాముడి గుడి గురించి మీ తరతరాలు చెప్పుకుంటారని అన్నారు.మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి గుడికి నా తరుపున 5 లక్షలు ఇస్తా...అయోధ్యలో గుడి కట్టినం.. గంగాధర లా కూడా తప్పక కట్టిస్తా అని అన్నారు.నరేంద్ర మోడీ 10 లక్షలు ఉద్యోగాలు ఇచ్చారు. గత పదేళ్ళలో కేసిఆర్ ఒక్క ఉద్యోగమైనా ఇచ్చిండా?..మీ పిల్లల ఉద్యోగాల కోసం కొట్లాడితే.. అర్ధరాత్రి పోలీసులతో గోరగోర గుంజుక పోయిండు. మీ కోసం ఇంత కొట్లాడితే మీరు ఓటు తీసుకపోయి కాంగ్రెస్ కి వేస్తిరి అని అన్నారు.రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు? మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు అని అన్నారు.చొప్పదండి ఉపాధి హామీ పనుల కోసం 167 కోట్ల 42 లక్షలు..రోడ్ల మెటీరియల్ కోసం..72 కోట్ల 91 లక్షలు ..చెట్ల పెంపకం కోసం 88 కోట్ల 52 లక్షలు కేంద్రం నిధులు ఇచ్చింది. ఒక్క గంగాధర మండలంలో ఉపాధి హామీ పనుల కోసం 29 కోట్ల 87 లక్షలు... రోడ్ల మెటీరియల్ కోసం 11 కోట్ల 6 లక్షలు.. చెట్ల పెంపకం కోసం 19 కోట్ల 29 లక్షలు కేంద్రం ఇచ్చిందని తెలిపారు.మీరు ఎంపిగా గెలిపిస్తే 150 రోజుల పాటు 1600 కి.మి. పాదయాత్ర చేసి మీ కోసం కేసిఆర్ తో కొట్లాడా.. కేసిఆర్ పదేళ్ల లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. 6 గ్యారంటీ లు 100 రోజుల్లో అని కాంగ్రెస్ చెప్పే హామీలు అమలు చేయకపాయే. రేపో, ఎల్లుండో ఎన్నికల కోడ్ వస్తుంది.. అది బూచిగా చూపి మళ్ళీ ఎగొట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఢిల్లీలో ఉన్న మోదీ ప్రభుత్వానికి ఓటేస్తేనే గ్రామాలకు నిధులు వస్తాయి.వచ్చేవి ఢిల్లీ ఎన్నికలు.. చాయ్ అమ్ముకునే వ్యక్తి మోదీ... పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. దయచేసి ఆలోచించి పువ్వు గుర్తుకి ఓటేయండి అని అన్నారు.మోదీకి ఓటేయకపోతే రైతులపై 15 వేల భారం పడుతుంది .కాంగ్రెస్ కి ఓటేస్తే పాకిస్థాన్ ,బంగ్లాదేశ్ నుంచి నిధులు తీసుకొస్తారా? కాంగ్రెస్ కి ప్రధాని అభ్యర్థి లేడు. ప్రధాని అభ్యర్థి లేని పార్టీకి ఓటు ఎందుకు వేయాలి? అని ప్రశ్నించారు. మహిళల దినోత్సవ సందర్భంగా మోదీ గ్యాస్ సిలిండర్ పై 100 రూపాయలు తగ్గించినాడు...మీరు నాకు ఓటేస్తే నేను వెళ్లి మోదీకి ఓటేస్తా...దేశం కోసం..ధర్మం కోసం.. పేదల కోసం పనిచేసే వ్యక్తిని అని అన్నారు.

# ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ఎంఐఎం నాయకులు కృతజ్ఞతలు తెలపడం సిగ్గుచేటు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ బిజెపి పార్టీ భయంతో, ఎంపీ బండి సంజయ్ కుమార్ పేరు చెప్పి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గత పది సంవత్సరాలుగా హాలీం వ్యాపారులను, రోడ్లపై షాపులు తొలగించి, వారి పొట్ట కొట్టారని, వివిధ కుంటి సాకులు చెబుతూ, నెల రోజులపాటు వారి వ్యాపారాన్ని పూర్తిగా గత 10 ఏండ్లుగా క్షీణించేటట్లు వ్యవహరించారని, అలాంటి నీచ చరిత్ర కలిగిన ఎమ్మెల్యే కమలాకర్ కు, ఎంఐఎం నాయకులు కృతజ్ఞతలు తెలపడం సిగ్గుచేటని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ విమర్శించారు. శనివారం విలేకరుల సమావేశంలో అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ బోర్డులపై సూచికల బోర్డులపై ఎక్కడ ముస్లిం కాలనీల పేర్లు కనిపించవని, ఉర్దూను రెండో అధికార భాషగా అమలు చేస్తున్నామని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు గొప్పలు చెప్పి ఆచరణలో అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. బిజెపి భయంతో, బండి సంజయ్ రాజకీయంగా ఎక్కడ లబ్ధి పొందుతాడోనని, గంగుల కమలాకర్ ఒక వర్గం ఓట్ల కోసం, కుట్రలతో కరీంనగర్లో ముస్లింల ఆనవాళ్లు లేకుండా చేయాలని చేశారని మండిపడ్డారు. మానవతా దృక్పథంతో మంత్రి పొన్నం ప్రభాకర్ హాలీం వ్యాపారుల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ తో మాట్లాడించి అనుమతి ఇప్పించారని ఇందులో గంగుల కమలాకర్ ఘనకార్యం ఏమీ లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్, నగర మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అఖీల్ వద్దకు, హాలీం వ్యాపారులు అనుమతి ఇప్పించాలని వస్తే, వారు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి అనుమతి ఇప్పించారని పేర్కొన్నారు. కరీంనగర్ నగరంలో ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ కార్యాలయాల బోర్డుపై ఉర్దూ లో వ్రాసి ఉన్నట్లు కనిపించదన్నారు. ఇప్పటికైనా ఎంఐఎం నాయకులు గంగుల కమలాకర్ కు అనుకూలంగా అడుగులకు మడుగులు తడం మానుకోవాలని ఇలాంటి చౌకబారు ప్రకటనలు ఇవ్వడం మానుకోవాలని హితువు పలికారు. ముస్లింల వక్ఫ్ బోర్డు భూమిని కబ్జా చేసినటువంటి వ్యక్తులకు, ప్రజా ఆమోదం పొందనటువంటి వారికి ఎంఐఎం నేతలు కరీంనగర్ లో ఇప్పటికైనా చరమ గీతం పాడి, తమ చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆమెర్, నాయకులు సిరిపురం నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో వ్యవసాయ అభివృద్ధి

**- ఐఏఎస్ అధికారి నరహరి**

**సూర్య జమ్మికుంట**



రైతు సేవక్ అగ్రిమాల్ ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిక్కి ఆత్య టెక్నాలజీ సౌజన్యంతో జమ్మికుంటలో వ్యవసాయ రంగం లో డ్రోన్స్ నూతన ఆవిష్కరణల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధ్య ప్రదేశ్ కలెక్టర్ పరికిపల్ల నరహరి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగం లో అధిక పంట దిగుబడి వస్తుందని అన్నారు. డ్రోన్ పరికరంతో సుమారు గంటకు ఇరవై ఎకరాల పంటకు పురుగుల మందులు పిచికారీ చేయవచ్చు అని చెప్పారు. పురుగుల మందు పిచికారి తోపాటు ఎరువులు సైతం ఈ డ్రోన్ పరికరంతో వెదజల్లు వచ్చని చెప్పారు.శ్రమ తక్కువ పెట్టుబడి ఆదా అవుతుందని అన్నారు.రైతులకు,యువతకు ఎంతగానో ఉపయోగ పడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో బిక్కి కంపెనీ యాజమాన్యం,రైతు సేవక్ అగ్రిమాల్ నిర్వాహకులు,ఆలయ ఫౌండేషన్ సభ్యులు గాదె గుణసాగర్ నేత ,జీడి రాజు, కోటేశ్వర్, అంజద్ పాషా, రైతులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతలు త్రాగునీటి కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తున్నరు

**- పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**

**సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కోరిన కాంగ్రెస్ నేతలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగర ప్రజల దాహార్తిని తీర్చాలని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, టిపిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బృందం నేడు కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో నగరపాలక సంస్థ పరిధిలో నీటి సరఫరా చేస్తుండగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగం పెరగడం, ఈసారి మానేరు జలాశయంలో నీటిమట్టం తగ్గుతుండడంతో దీని ప్రభావం నీటి పంపిణీ పై పడిందని అన్నారు. రోజులుగా వేళా పాల లేకుండా నల్లనీరు వస్తుండడం, ప్రెషర్ రాకపోవడంతో కొన్ని ప్రాంతాలలో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, నగరంలో కొన్ని డివిజన్లో నీటి ఎద్దడి మొదలైందని, విలీన కాలనీలో ఈ పరిస్థితి ఇంకా తీవ్రంగా ఉందని పలు ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా నీటి సరఫరాతో కొన్ని చోట్ల ఒక వీధిలో ఒక సమయానికి, మరోవైపు రోజు విడిచి రోజు నీటి సరఫరావడం ఏమిటని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. రానున్నది వేసవికాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని నగర ప్రజల దాహార్తి తీర్చడానికి ముందస్తు ప్రణాళికలు రూపొందించి నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో ప్రతిరోజు త్రాగునీరు సరఫరా ఉండేలా చూడాలని లీకేజీ మరమ్మతులు చేయాలని కోరడం జరిగిందనీ అన్నారు. కొంతమంది బి ఆర్ ఎస్ నాయకులు కృతిమ నీటి కొరత సృష్టించి ప్రజలను భయాందోళన గురి చేయాలని చూస్తున్నారని కలెక్టర్ కు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిగంటి అనిల్, రోళ్ళ సతీష్, దిలీప్ కుమార్, వంగల విద్యాసాగర్, ఇమ్రాన్, వసీం, మహమ్మద్ ఆమేర్, వీర దేవేందర్ పటేల్, హరీష్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అమిత్ షా సభను విజయవంతం చేయాలి

**సూర్య, హుజురాబాద్**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఈనెల 12వ తేదిన రాష్ట్రపార్టీ ఆధ్వ ర్యంలో హెూం మంత్రి అమిత్ షా నిర్వహించే బూత్ అద్యక్షుల సమ్మెళ నం, సోషల్ మీడియా కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా సమ్మెళనం విజయవంతం కోసం ప్రతి ఒకరు కృషి చేయాలనీ కోరారు. సమావేశ అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జిల్లా ఆఫీస్ సెక్రెటరీ మాడుగుల ప్రవీణ్ కు నివాళులు అర్పించి వారి ఆత్మ కు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, జిల్లా కార్యదర్శి, పట్టణ ఇంచార్జీ నరసింహరాజు, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 36 వ డివిజన్ సీసీ రోడ్ల నిర్మాణం కు భూమీ పూజ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గత 4 సంవత్సరాల మా పాలకవర్గం లో ప్రజలు ఆశ్చర్య పడే విధంగా నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి లో భాగంగా శనివారం మేయర్ యాదగిరి సునీల్ రావు 36 వ డివిజన్ లో పర్యటించారు. మంకమ్మతోట ప్రాంతంలొ స్థానిక కార్పోరేటర్ గుగ్గిల్ల జయశ్రీ శ్రీనివాస్ తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 23 లక్షల నిధులతో రెండు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం కు భూమీ పూజ చేశారు. చేపట్టిన పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా సెంట్రింగ్ ఓనర్స్ సొసైటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ సీతారాంపూర్ లో పదిలక్షల ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టనున్న జిల్లా సెంట్రింగ్ ఓనర్స్ సొసైటీ భవన నిర్మాణ పనులను శనివారం ఎంపీ బండి సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సెంట్రింగ్ ఓనర్స్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు రాజయ్య, నాగరాజు , సొసైటీ సభ్యులు, కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ , బిజెపి నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

**- తుమ్మేటి సమ్మిరెడ్డి**

**సూర్య జమ్మికుంట**



రాష్ట్ర పోలీస్ అధికారుల పై మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పోలీస్ ఎస్కార్ట్ వాహనాలు పెట్టుకొని పోలీస్ అధికారుల పైన దుర్భాషలాడాడని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం చాలా ప్రశాంతంగా ఉందన్నారు ఇలాంటి ప్రశాంత వాతావరణంలో చూసి తట్టుకోలేని కౌశిక్ రెడ్డి రాజకీయాల్లో అలజడిని సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఏ పార్టీ నాయకులను కార్యకర్తలను గాని వేధించినటువంటి చరిత్ర లేదని అన్నారు.గతంలో విద్యార్థి సంఘ నాయకుల పైన ప్రజాప్రతినిధుల పైన అక్రమ కేసులు పెట్టినటువంటి నీచ చరిత్ర కౌశిక్ రెడ్డిది అన్నారు మరోసారి మంత్రిపై వ్యాఖ్యలు చేస్తే సహించమని హెచ్చరించారు వెంటనే పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సమ్మిరెడ్డి కోరారు.

## దశాబ్దాల కలకు సాకారం

**- ఎమ్మెల్యే చొరవతో కెనాల్ పునరుద్ధరణ**

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం ,మారెల్లకుంట ప్రాంతానికి సంబంధించిన రైతులు తమ పంట పొలాలకు సాగునీరు అందడం లేదని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకొని రాగా వారు వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి తన సొంత ఖర్చుతో కెనాల్ ను పునరుద్ధరించి పంట పొలాలకు సాగు నీరు అందించడం జరిగింది. మా సమస్యకు సత్వర పరిష్కారం చూపినా ఎమ్మెల్యేకి ఈ సందర్భంగా రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిరిసేడులో వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

**- ముత్యాల తలంబ్రాలు మోసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ అపర్ణ సోమేశ్వరస్వామి శివాలయంలో శుక్రవారం రాత్రి శివ పార్వతుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా వేద పండితుల మంత్రోత్సరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కొండ విజయ్ స్వగృహం నుండి మేళతాలాల మధ్య ముత్యాల తలంబ్రాలు మోసుకెళ్లి శివాలయంలో నిర్వహించే శివపార్వతుల కళ్యాణానికి సమర్పించారు. ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక అర్చన, అభిషేకాలు చేసిన అనంతరం వేదపండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని శాలువా తో సత్కరించి శివాలయం ఫోటో ఫ్రేమ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుక - తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్, ఆలయ అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ, మురహరి నరేందర్ రెనుకుంట్ల సారయ్య, జిల్లెల దేవేందర్ రెడ్డి,వేముల సుధాకర్ రెడ్డి, కోడం రజిత- శ్రీనివాస్, కురిమిండ్ల చిరంజీవి,మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమార్, మరిగిద్ద మొగిలి,పర్కాల విజయ్, వంగ రామకృష్ణ, అబ్బిడి శివారెడ్డి, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీ లాడ్స్ ద్వారా హైమాస్ట్ లైట్ ప్రారంభం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలంలోని రామక్రిష్ణకాలనీ గ్రామం చర్లపల్లి పరిధిలో బేడ బుడిగ జంగాల కాలనీ లో నిర్మిస్తున్న కాళికామాతా గుడి వద్ద హైమాస్ట్ లైట్ ను శనివారం ప్రారభించినట్లు బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.2022-23 ఎంపీ లాడ్స్ కు సంబందించి లక్ష నిధులతో హైమాస్ట్ లైట్ ను మంజూరు చేసిన ఎంపీ బండి సంజయ్ కు బేడ బుడిగ జంగం కులపెద్దలు, కాళికామాతా ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

# ప్రవేట్ కంపెనీల వైపు యువత చూపు

## - మెగా జాబ్ మేళాకు విశేష స్పందన.. - నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం. - ఎమ్మెల్యే విజయ రమణారావు





**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి లేక కన్సల్టెన్సీల చుట్టూ తిరుగుతున్న నిరుద్యోగ యువతకు ప్రైవేటు కార్పొరేటర్ కంపెనీ లలో ఉపాధి కల్పించాలని తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.-ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. 65 ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాల కోసం నిర్వహించిన జాబ్ మేళలో మొత్తం 1538 మంది అభ్యర్థులు టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి పోర్టల్ నందు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగా, 312 మంది అభ్యర్థులను విద్యార్హతల ఆధారంగా ఎంపిక చేశారు. ప్రైవేటు కంపెనీలలో రాణించ డానికి యువత పోటీ పడుతూ వచ్చారు. పెద్దపెల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళను ఎమ్మెల్యే విజయ రమణారావు రిబ్బన్ కట్



చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగ యువత ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చొరవతో మెగా జాబ్ మేళాలు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఐటి, ఫార్మసీ, భవన నిర్మాణ రంగం, మార్కెటింగ్, హెల్త్, హాస్పిటాలిటీ మొదలైన పలు రంగాలకు చెందిన కంపెనీలు తమ ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వ ంలో 90 రోజుల వ్యవధిలో 30 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు మెరిట్ ఆధా రంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని అన్నారు. 11 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం మెగా డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేసిందని , అదేవిధంగా గ్రూపు ఉద్యోగాల ఖాళీల భర్తీ కోసం సైతం నోటిఫికేషన్ జారీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు మాట్లాడుతూ యువత ముందస్తుగా ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేసేందుకు సన్నద్ధం కావాలని, హైదరాబాద్, బేంగళూరు వంటి మెట్రో సిటీలలో ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయని, యువతకు ఉపాధితో పాటు ముందుగా మార్కెట్లో అనుభవం సంపాదించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే ఎంపిక పత్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ ఎ.సురేష్ ,ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ సత్యవాణి,సిబ్బంది, సంబంధిత అధికారులు, నాయకులు, పలు కంపెనీల హెచ్ఆర్ లు,డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘంలోని

# రెండు గ్రూపుల విలీనానికై చేసిన ప్రయత్నం విఫలం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో గిరిజన ఉద్యోగుల సంఘంలోని రెండు గ్రూపుల విలీనానికై చేసిన ప్రయత్నం విఫలమైందని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం( రిజిస్ట్రేషన్ నంబర్ 330/2021) రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ కర్ణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం గిరిజన ఉద్యోగుల సంఘం రెండు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే సపరేటుగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఒక గ్రూప్ కు నేతృత్వం వహిస్తున్న అధ్యక్షులు బానోత్ కర్ణ నాయక్ సిఅండ్ఎండి బలరాం నాయక్ సూచన మేరకు రెండు గ్రూపులను ఒకటి చేయాలనే ఉద్దేశంతో ఇంకో గ్రూపు వాళ్లకు నేతృత్వం వహిస్తున్న భాస్కర్ నాయక్, భూక్య నాగేశ్వరరావు మరియు పంతుల నాయక్ తదితరులతో మాట్లాడి గత వారం ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, సింగరేణిలోని గిరిజన ఉద్యోగులందరికీ సమాచాం మిచ్చి ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఎన్నికలు పెట్టుకుని గెలిచిన వారి తోటి అసోసియేషన్ ను నడిపిద్దాం అని చెప్పడం జరిగిందని, సింగరేణిలోని గిరిజనులు ఎవరైనా ఈ ఎన్నికల్లో పోటీ చేయొచ్చుని, సీక్రెట్ బ్యాలెట్ ద్వారా మెజారిటీ ఉన్న నాయకులను ఎన్నుకొని ఒకటే సంఘంగా మన అసోసియేషన్ ను నడిపిద్దాం అని పేర్కొనడం జరిగిందని తెలిపారు. దీనికి అవతలి గ్రూపుకు చెందిన భాస్కర్ నాయక్, భూక్య నాగేశ్వరరావు మరియు పంతుల నాయక్ తదితరులు స్పందించిన విధానం ఏమిటంటే



ఎన్నికలు పెట్టుకుందాం కానీ అందులో ఆంధ్రా కు చెందిన గోళ్ళ రమేష్ అనే వ్యక్తి పోటీ చేయకూడదని, అతనికి ఏ రకమైన పదవి ఇవ్వడానికి కుదరదని, ఈ నిబంధనకు మీరు ఒప్పుకుంటే మేము మిగతా విషయాలపై మాట్లా డతాము అని చెప్పారని తెలిపారు. అంతేకాకుండా మొత్తం ఉద్యోగులతో ఎన్నికలు జరపడానికి మేము ఒప్పుకోము, మొదట ఏరియా కమిటీలు వేయాలని, ఏరియా కమిటీల వాళ్లు మాత్రమే సెంట్రల్ కమిటీని ఎన్నుకోవాలని నిబంధనగా చెప్పారన్నారు. అంతేకాకుండా ఒకటిగా ఏర్పడిన అసోసియేషన్ను మా రిజిస్ట్రేషన్ మీద నడపాలని, ఎన్నికలు జరగడా నికి ముందే మీ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ ను రిజిస్టర్ ఆఫీసుకు వెళ్లి క్యాన్సల్ చేపించి మాకు చూపించాలని కూడా నిబంధన విధించారని తెలిపారు. దీనికి ప్రతిస్పం దనగా మేము ఆంధ్రావాళ్లు పోటీ చేయకూడదు అనే నిబంధన పెట్టడం సరికాదని, తెలంగాణకు చెందిన గిరిజన ఉద్యోగులు 95 శాతం మంది సింగరేణిలో ఉన్నారు కాబట్టి మీరు ఆంధ్ర వాళ్ళని పోటీ చేసినా ఓడించవచ్చు కదా పోటీ చేయకూడదు అని అనడం రాజ్యాంగ విరుద్ధం మరియు సబబు కాదని తెలిపామన్నారు. సింగరేణిలో జరిగిన యూనియన్ ఎన్నికలలో కానీ, అధికారుల ఎన్నికలలో కానీ, ఎమ్మెల్యే ఎన్నికలలో కానీ ఇలాంటి నిబంధన లేదు కదా అని విన్నవించడం జరిగిందన్నారు. దీనికి వారు ఎట్టి పరిస్థితుల్లో మేము గోళ్ళ రమేష్ అనే ఆంధ్ర వ్యక్తి పోటీ చేయడానికి ఒప్పుకోము దీనికి మీరు అంగీకరిస్తే రెండు గ్రూపులు ఒకటి కావడానికి మిగతా విషయాలను చర్చించుకుందాం అని చెప్పారని తెలిపారు. దీని మీద మా గ్రూపులో ఉన్న అందరమూ చర్చించుకుని రాజ్యాంగం ప్రకారం పోటీ చేసే హక్కు ఎవరికైనా ఉంటుంది కాబట్టి ఇలాంటి నిబంధనకు మేము ఒప్పుకోవటం లేదు అని వారికి తెలియచేయడం జరిగిందన్నారు. ఈ విధంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం లోని రెండు గ్రూపుల విలీన ప్రక్రియ విఫల మైందని, ఈ విషయాన్ని సింగరేణి యాజమాన్యం కూడా గమనించాలని కోరారు. అతి కొద్ది రోజుల్లో మేము ఒక జనరల్ బాడీ మీటింగ్ పెట్టుకుని మా గ్రూపునకు సంబంధించిన కొత్త కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని, ఆ ఎన్నికలలో సింగరేణి గిరిజన ఉద్యోగి ఎవరైనా సరే ఏ గ్రూపుకు చెందిన వ్యక్తి అయినా సరే పోటీ చేయవచ్చని, గెలిచి సంఘాన్ని లీడ్ చేయవచ్చు అని తెలియచేసారు. ఇది సింగరేణిలోని ప్రతి గిరిజన ఉద్యోగి మరియు యాజమాన్యం గమనించవ లసిందిగా కోరారు.

# సింగరేణి సంస్థ లో అనుక్షణం భద్రతతో పని చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ 03 :** సింగరేణి సంస్థ గనిలో విధులు నిర్వహిస్తున్నప్పుడు అనుక్షణం భద్ర తతో పనిచేయాలని రామగుం డం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.రఘు కుమార్ అన్నారు. ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎంగా బాధ్యతలు స్వీకరించిన కె. రఘుకుమార్ మొద టి సారిగా అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. వారిని ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అధికారులు సన్మానించారు. అనంతరం లాంగ్ వాల్ డెవల ప్మెంట్ భద్రత పై తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. భద్రత పై తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గని లో భద్రత పై తీసుకుంటున్న చర్యలు , ప్రణాళికల గురించి ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు వివరించారు. తర్వాత గని లోపలికి వెళ్లి పని స్థలాల్లో భద్రత పై తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. సందర్భంగా సేఫ్టీ జిఎం మాట్లా డుతూ పని స్థలాల్లో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, భద్రతతో కూడిన విధులు నిర్వహిం చాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



ఏరియా ఇంజనీర్ సీతారామం, ఏరియా సేఫ్టీ అధికారి సి. హెచ్. వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి. రఘురాం, సూపరిండెంట్ ఆఫ్ మైన్స్ కె. జనార్ధన్, ఎం.తిరుపతి, ఫిట్ ఇంజనీర్ వి.జే.వెంకటేష్, సర్వే అధికారి ఎం.నారాయణ లతోపాటు ఇతర అధికారులు ఉన్నారు.




# అథ్లెటిక్‌లో బుగ్గాజికి జాతీయస్థాయిలో రజతం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి అజ్జారకాడులోని మహాత్మగాంధీ స్టేడియం నందు ఉడిపి మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్(ఆర్) వారి నిర్వహణలో జరుగుతున్న రెండవ సౌత్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్షిప్ జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఓసి1 ఉద్యోగిగా పనిచేస్తున్న కాంటెవాడ బుగ్గాజి పాల్గొని జాతీయ స్థాయి 5000 మీటర్ల రేస్ వాక్ పోటీలో 55 సంవత్సరాల విభాగంలో రెండవ స్థానంలో నిలిచి రజత పతకం సాధించారు. ఉడిపి మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్ షెట్టి, ఉదయ్ కుమార్ షెట్టి ల ద్వారా రజత పతకం మెడలు, ప్రశంసా పత్రం అందుకున్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం 8వ కాలనీకి చెందిన కాంటెవాడ బుగ్గాజీ ఈ ఈవెంట్ లో పాల్గొని రజత పతకం సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# నేల నేస్తం అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి..**

ప్రపంచ ధరణి దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 24 న సేంద్రియ వ్యవసాయ విధానం లో కృషి చేస్తున్న రైతులకు రాష్ట్ర స్థాయిలో నేల నేస్తం అవార్డు 24 పేరుతో అందించనున్నట్లు ధర్మ పీఠం మానవ వికాస కేంద్రం సంస్థ వ్యవస్థాపకులు కుచన మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రతి జిల్లా నుండి ఒకరికి జిల్లా స్థాయి లో నేల నేస్తం 2024 ప్రశంస పత్రం అందించనున్నట్లు తెలిపారు. అవార్డు కోసం రైతులు తమ వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి తో ధ్రువీకరించి నమోదు పత్రాన్ని మర్చి 29 లోపు 7095026350 కి వాట్సప్ ద్వారా పంపించాలని కోరారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**



మండలంలోని కొలనూర్ ,హరిపురం ,గోపరపల్లి గ్రామాల్లో స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు శనివారం రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గోపరపల్లి గ్రామంలో నూతన యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, కొలనూర్ హరిపురం గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బైరి రవి గౌడ్, దొడ్డ శంకర్, రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాలుగొన్న జీఏంలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ3 ఏ.పీ.ఏ ఏరియాలోని ఎస్ అండ్ పిసి ఆవరణలో గల శ్రీశ్రీశ్రీ త్రయంబకేశ్వరాలయం నందు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్జీ-3 జి.ఎం నరేంద్ర సుధాకర రావు, ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు పాల్గొని శివాలయము నందు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమము లో పాల్గొన్నారు. వారితో పాటు ఎస్ ఓటు జీఎం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఏ.జి.ఎం పి.శ్రీనివాసులు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మి నారాయణ, అధికారులు కే.చంద్రశేఖర్, ముప్పిడి రవీందర్ రెడ్డి, కే.ఐలయ్య, గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉత్సహంగా కొనసాగిన అల్ఫోర్స్ కౌస్తూబమ్




**సూర్య కరీంనగర్ ప్రతినిథి**

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల వల్ల ఉల్లాసం కలడమే కాకుండా విజయాల పట్ల ఆసక్తి పెరుగుతుందని డా.ఎల్.రాజభాస్కర్ రెడ్డి అన్నారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ మైదానంలో కౌస్తూబం పేరుతో నిర్వహింపబడిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ముఖ్యఅతిధిగా ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటు వంటి చదువుల స్వరూపిణి సరస్వతిమాత విగ్రహానికి పూలమాలవేసి జ్యోతిప్రజ్వలన చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లితండ్రుల మాటలను అనుసరించి విజయాలు సాధించి వారికి సంతృప్తిపర్చాలని తద్వారా సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. నేడు సమాజంలో చాలా మార్పులు చోటుచేసుకుం టున్నాయని తెలుపుతూ వాటిని అనుసరిస్తూ ఉన్నత శిఖరాలను అందుకోవాలని చెప్పారు. తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తూ ఉత్తమంగా ఉండాలని చెప్పారు. విశ్వంలో చోటుచేసుకునే పలు విధానలను తెలుసుకొని ముందంజలో నిల్వాలని సూచించారు. ప్రతి విషయాన్ని క్లుప్తంగా విశ్లేషించి పట్టు సాధించాలని చెప్పారు. పురాణాల పట్ల, ఇతిహాసాల పట్ల అవగహాన ఉండాలని వారు కోరారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృధా కాకుండా చుడాలని చదువుకునే సమయాన ఎన్నో అటుపోట్లు ఉంటాయని వాటిని అధిగమించి ముందుకు పయనించాలని తెలిపారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అరోగ్యకరంగా ఉండాలని, చదువులోని వివిధ విషయాలాను తెల్సుకోవాలని వాటకి సంబంధించిన వివిధ పోటి పరీక్షలలో పాల్గొని ఘనవిజయాలను నమోదు చేయాలని చెప్పారు. తల్లితండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశాలను వమ్ము కాకుండా చుడాలని వారు చేసే ప్రతి పని మీ కోసమేనని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా పలు పనులను ఎటువంటి వాయిదా లేకుండా త్వరగతిన చేయాలని సూచించారు.మన విద్యాసంస్థల్లో విద్యార్థులకు కావల్సిన వనరులు అధికంగా కల్పిస్తున్నామని చెప్పారు. అదే విధంగా వార్షిక ప్రణాళికలలో భాగంగా నిర్వహింపబడిన పలు పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులందరికి బహుమతులను ప్రదానం చేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు, నాటికలు, ఆలపించిన గేయాలు చాలా ఆకర్షించాయి. విద్యార్థులు చేసిన మైమ్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాలపై కేసు నమోదు

**సూర్య, వీణవంక:**

వీణవంక మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన అంబరగొండ విజేందర్(45) తండ్రి రాజీరు గురువారం రాత్రి తన స్వంత పని మీద ఎంపిటిసి ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఆకారణంగా అలుగువెల్లి కవిత భర్త కోమల్ రెడ్డి ఆపి బూతులు తిడుతూ కర్రతో తలపై దాడి చేశాడు. గాయాలతో తరవాత కోమల్ రెడ్డి కూడా వచ్చి అదే కర్రతో తలపై కొట్టడంతో వారి బిడ్డ కూడా వచ్చి బూతులు తిట్టుకుంటూ చెప్పుతో కొట్టిందని, ఎన్నిటికైనా నిన్ను చంపుతాము అని బెదిరించారని, పాత పగలు మనస్సులో పెట్టుకొని పతకం ప్రకారం దాడి చేసి గాయపరిచాడని విజేందర్ ఫిర్యాదు చేయగా ముగ్గురిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ తిరుమతి పేర్కొన్నారు.

కరీంనగర్ బహిరంగ సభకు కదలిరండి

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్..

**- టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూపతి రెడ్డి..**

**సూర్య మల్యాల**



ఈనెల 12న కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్వహించే పార్లమెంట్ స్థాయి భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఎన్నికల ఇన్చార్జిటూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూపతి రెడ్డి కోరారు శనివారం మల్యాల మండల కేంద్రం లో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యక ర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రామ్మోహన్ రావు ఫోరం మాజీఅధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ పోతారం మల్యాల నూకపల్లి సింగల్ విండో చైర్మన్ లు సాగర్ రావు మధుసూదన్ రావు రామ్ లింగారెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ త్రైదల శ్రీలత బిఆర్ఎస్ నాయకులు రౌతు రవి వర్మ పందిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఇప్పలపల్లిలో నారీ శక్తి ఫిట్ నెస్ రన్ కార్యక్రమం

**సూర్య, వీణవంక**



అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని శనివారం వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామంలో నెహ్రూ యువ కేంద్ర, ఆదర్శ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో నారీ శక్తి ఫిట్ నెస్ రన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలకు పరుగుల పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మహిళా సంఘాల వివో లకు శాలువాలతో ఘనంగా సన్మానం చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఎన్.వై.కే జిల్లా అడ్వైజరీ కమిటీ మెంబర్ గొడుగు వినోద్ కుమార్, విఓఏ ఈదునూరి స్వరూప, కొలిపాక సునీత, చుక్క సింధు, మౌనిక, లక్ష్మి, అపర్ణ, పింగిళి రజిత తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలు దర్శించుకున్న కృష్ణారావు

**సూర్య మల్లాపూర్**



మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు కొత్తదామరాజ్ పల్లి, వేంపల్లి, మొగిలిపేట్ గ్రామాల శివాలయ జాతర మహోత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం ఆయా ఆలయాల్లో దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం జువారి కృష్ణారావు ను గ్రామస్థులు సన్మానించారు వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుండ్ర శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కోటగిరి ఆనంద్ గౌడ్, నేవురి శ్రీధర్, గజ్జి గంగారెడ్డి, ఎల్కా కమలాకర్, బెజ్జారపు చంద్ర శేకర్, దప్పుల నర్సయ్య, నల్ల బాపు రెడ్డి, నాగర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశంలో మహిళలకు ప్రత్యేక స్థానం

**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

**15 సూర్య కరీంనగర్ ప్రతినిథి**




భారత దేశంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉంది. మహిళలను కొలుస్తూ పూజిస్తూ ఉంటాం అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లోని రెవిన్యూ గార్డెన్ లో నిర్వహించిన నారీ విజయభేరీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళ దినోత్సవం రోజు మాత్రమే కాకుండా నిత్యం మహిళలను గౌరవిస్తెనే భరత మాతకు మనమిచ్చే గౌరవం ఇచ్చినట్లవుతుందని అన్నారు.మోదీ మహిళల అభ్యున్నతి కోసం 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. రాజకీయాల్లో వారికి వివిధ హోదాల్లో తగిన ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. మోదీ ప్రధాని అయిన తరవాత అనేక సంక్షేమ పథకాలను మహిళలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టారు. కేంద్ర క్యాబినెట్ లో మహిళలకి మోదీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు.

దేశ అత్యున్నత పదవిలో ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ .. మొట్ట మొదటి విదేశాంగ శాఖ మంత్రిగా సుష్మా స్వరాజ్ ని నియమించారనీ అన్నారు. ప్రతి గ్రామంలో మహిళల కోసం టాయిలెట్స్.. ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు వంటి సంక్షేమ పథకాలను మోదీ ప్రవేశ పెట్టారు.ముస్లిం మహిళల కోసం మోడి ట్రిపుల్ తలాక్ ప్రవేశ పెట్టారు. మహిళలు, ప్రశాంత జీవితం,సౌకర్యవంతమైన జీవితం గడపాలని అమ్మవారిని వేసుకుంటున్ననీ అన్నారు.

## ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు కు ఘన స్వాగతం

**సూర్య-గోదావరిఖని:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు కు రామగుండం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ప్రభుత్వ సలహాదారుడి హోదాలో మొదటిసారిగా రామగుండం ప్రాంతానికి వచ్చిన ఆయనకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం రామగుండం పట్టణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వేణుగోపాల్ రావును ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఐఎన్ టీయుసి సీనియర్ నేత బి.జనక్ ప్రసాద్, కార్పొరేటర్లు బొంతల రాజేష్, కొలిపాక సుజాత, మహంకాళి స్వామి, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, రాజిరెడ్డి, పెద్దెల్లి ప్రకాష్ తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావుకు తగదు.

**- మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**

**సూర్య, హుజురాబాద్.**

ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం మాజీ మంత్రి హరీష్ రావుకు తగదని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహి హుస్సేన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.... ఉద్యమాల సమయంలో ఉద్యోగులు కూడా పాల్గొన్న విషయం మంత్రి హరీష్ రావుకు తెలియదా అని అన్నారు. ఉద్యోగులు ఇతర వర్గాలు రైతులతో కలిసి ఉండే వాతావరణం ఉండగా ఇద్దరి మధ్య అపార్థాలు వచ్చే విధంగా మాట్లాడడం హరీష్ రావుకు తగదని అన్నారు. టిఆర్ఎస్ పాలన కాలంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించలేదని అన్నారు కొత్త ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల వేతనాలు సమయానికి వస్తున్నాయని టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 22 వరకు జీతాలు రాలేదన్న విషయం ఆయన మరిచిపోయారా అని అన్నారు ఉద్యోగుల మనోభావాలకు దెబ్బ తలిగే విధంగా మాట్లాడడం సరికాదని అన్నారు. 317 జీవో ప్రకారం ఎంతోమంది ఉద్యోగులు ఇబ్బంది పడ్డ విషయం ఆయనకు తెలియదా అని అన్నారు

## కొండగట్టు ఘాటు రోడ్డుపై ఆటో బోల్తా

**11 మందికి గాయాలు ..ఒకరి పరిస్థితి విషయం**




**సూర్య మల్యాల**

కొండగట్టు ఘాటు రోడ్డు పై ఆటో బోల్తా పడిన ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో కొండగట్టు ఘాటు రోడ్డు కిందికి దిగుతున్న సమయంలో ఆటో డ్రైవర్ బేక్ వేయడంతో ఆటోబోల్తా పడడంతో అందులో ఉన్న 11 మంది కి గాయాలు కాగా ఒకరి విషయంగా ఉన్నట్టు సమాచారం స్థానికులు స్పందించి అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుని పరిశీలించారు ఆటోలోని ప్రయాణికులు మంచిర్యాల జిల్లా మాదరీపేట లక్షెట్టిపేట్ వాసులుగా గుర్తించినట్టు పోలీసులు తెలిపారు

## హైమాక్స్ లైట్ల బహుకరణ

**సూర్య, వీణవంక**



శివాలయం ముందు విద్యుత్ లైట్లతో విరజిల్లాలని ఐమాక్స్ లైట్లను భక్తులు బహుకరించారు. వివరాల ప్రకారం... వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో అతి పురాతనమైన శివాలయంకు సుమారు 40 వేల రూపాయల విలువ గల ఐమాక్స్ లైట్లను గుంటి రవీందర్, ఎలబాక సదయ్య, కటుకోజుల సంపత్, నరసింహా చారి లు శనివారం బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు నెరవేరడంతో ఈ లైట్లను బహూకరించడం జరిగిందని, ఆ దేవుని దయతో మునుముందు మంచి కార్యక్రమాలతో ముందుకు రావడం జరుగుతుందని తెలిపారు.

# బిఆర్ఎస్ కు షాక్ ఇచ్చిన సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ


- రాజకీయాల్లోకి లాగొద్దంటూ పార్టీలకు విజ్ఞప్తి
- వస్త్ర పరిశ్రమ బకాయిలకు గత ప్రభుత్వమే కారణం
- మహా ధర్నాలో పాల్గొనబోమంటూ స్పష్టం
- ఆదుకునే పార్టీలకే అండగా ఉంటాం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చింది. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు పడ్డది గత ప్రభుత్వమేనని ఆరోపించింది. సిరిసిల్ల నేతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14లోగా బకాయిలు విడుదల చేయకుంటే 15న మహా ధర్నా చేపడతామని బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం సిరిసిల్ల పట్టణంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో అన్ని శాఖలకు చెందిన వస్త్ర పరిశ్రమ ప్రముఖులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు తాటిపాముల దామోదర్ మాట్లాడుతూ నేతన్నల బకాయిలపై మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. సిరిసిల్ల నేతన్నలకు సుమారు 200 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించకుండా ఆపింది గత ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం, రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నేత కార్మికుల సమస్యను టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుకు తీసుకొస్తున్నారని ఆరోపించారు. బతుకమ్మ చీరల ఆర్డర్ పేరుతో సిరిసిల్లలోని



మిగతా అన్ని రకాల పరిశ్రమలను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిందని, గత ప్రభుత్వ బకాయిలను కూడా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో నిర్వహించే ఎలాంటి ధర్నాలలో తాము పాల్గొనబోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు మండల సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం సిరిసిల్ల నేత పరిశ్రమను ఆదుకోవడానికి బతుకమ్మ చీరల పథకాన్ని ప్రవేశపెట్టింది నిజమే అయినా వాటి బకాయిలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఆర్డర్లు ఇవ్వడం అటుంచి బకాయిలు చెల్లించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరిగా పవర్లూమ్ పరిశ్రమకు 50% విద్యుత్ సబ్సిడీని, ఎస్ ఎస్ ఐ యూనిట్లకు కూడా కొనసాగించాలన్నారు. కొంతమంది స్వార్థపూరిత వ్యక్తుల వల్ల ఎస్ఎస్ఐ యూనిట్ల యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం నాయకులు బూట్ల నవీన్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని నేతన్నలకు 3500 కోట్లకు పైగా నిధులు వెచ్చించినట్లు మాజీ ఎంపీ వినోద్ కుమార్ ప్రకటించడాన్ని ఖండించారు. బతుకమ్మ చీరలకు ఇచ్చిన డబ్బులు 60 శాతానికి పైగా దారం కొనుగోళ్లకే వెచ్చిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తాము ఉత్పత్తికి కూలి మాత్రమే తీసుకున్నామని, ఆ రేట్లను కూడా ప్రభుత్వమే నిర్ణయించిందన్న విషయాన్ని గుర్తించాలని కోరారు. తమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై నమ్మకం ఉందని, తాము ఏ ధర్నాలలో పాల్గొనబోవడం లేదని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో చేనేత వస్త్ర వ్యాపార సంఘం నాయకులు గౌడరాజు, ఏనుగుల ఎల్లయ్య, పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం నాయకులు గోవిందు రవి, శ్రీరామ్ సత్యనారాయణ,మల్లేశం,యార్న్ అసోసియేషన్ అధ్యక్షులు పిస్క మధు, దుబాల మొండయ్య సైజింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌడ సురేష్, వేముల వెంకట నరసయ్య, డయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చిలుక రాజేశం, కార్యదర్శి కోడం శ్రీనివాస్,కాటన్ క్లాత్ ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు కట్టెకోల లక్ష్మీనారాయణ, కొక్కుల వెంకటేశం, మ్యాక్స్ సంఘాల అధ్యక్షులు వెల్దండి శంకర్, కార్యదర్శి వేముల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com రాజన్న సిరిసిల్ల

## నవ రసాలు ఓలికించిన నాటకం

**సూర్య బోయినపల్లి**



భాష సాంస్కృతిక శాఖ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా జరుగు తున్న శివార్చన కార్యక్రమాలలో భాగంగా శనివారం ఉదయం 3 గంటలకు శివ సాక్షాత్కారం అను నాటకము వేములవాడ కళాకారులచే ప్రదర్శించబడినది ఇట్టి నాటకము నవరసాలు ఒలికించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింద ఇట్టి నాటకంలో సత్యహరిశ్చంద్రుడు బొడ్డు రాములు, సావన్ పెల్లి శ్రీనివాస్, నక్షత్రకుడు వారాల దేవయ్య, చంద్రమతి ,పోలీస్ శ్రీనివాస్,మల్లేశం, శంకరుడు కనపర్తి హనుమాన్లు,కాల కౌశికుడు గరిగంటి చంద్రయ్య,చిలుముల రమేష్, భటులు వేములవాడ దుర్గయ్య ,గుమ్మడి రాజేశం, లోహితాస్యుడుగా వారాల సాత్విక్ సాయి నటించారు. వీరి నటన కౌశలతకు మెచ్చి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి గ్రామంలో ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం రాజమౌళి శర్మ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వేదమంత్రాలతో కనులారా విందు గా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్య, మాజీ ఉపసర్పంచ్ , మాజీ వార్డ్ మెంబర్ పాలజీ రాజేంద్రప్రసాద్ ,నల్లాల లక్ష్మీనారాయణ ,ఎం వేణు, సండే సారం కిట్టు, తీర్థాల సదయ్య కరుణాకర్ , కూస రవీందర్ ,చెంచుఎల్లయ్య ,కూస నరేష్, నక్క లక్ష్మీనారాయణ ,గ్రామాలలోని పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జీరో కరెంట్ బిల్లు ప్రారంభం

-పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య,ఎల్లారెడ్డిపేట**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వినియోగదారులకు జీరో బిల్లులు ఇవ్వడం శనివారం నుండి మండలంలోని గుండారం గ్రామంలో ప్రారంభమైంది. లైన్మెన్ మల్లేష్ వినియోగదారులకు జీరో బిల్లులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు బానోతు రాజు నాయక్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు గృహ వినియోగానికి అందజేసే ఉచిత విద్యుత్తును ప్రారంభమైనట్లు తెలిపారు. అన్ని అర్హతల నుండి గృహ జ్యోతి రాని వినియోగదారులు వారి యొక్క ప్రజాపాలన దరఖాస్తులో పొందుపరిచిన రేషన్ కార్డు వివరాలు, ఆధార్ కార్డు వివరాలు, మండల ఎంపీడీవో ఆఫీస్ లో సరి చూసుకోవాలని తెలిపారు. అధికారులకు తమ రసీదును చూయించి గృహజ్యోతి పథకం కింద నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సూడిద రాజేందర్ ,మండల ఫిషర్మన్ అధ్యక్షుడు జజారీ శీను ,ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మున్సింగ్ రాథోడ్, యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతి నాయక్, సీనియర్ నాయకులు భాస్కర్ జదవ్, న్యాలపల్లి కిషన్ ,చారి, అజ్మీర, శీను, లకావత్ మణిరం, భాస్కర్ ,జజారీ ,నరసయ్య , బానోతు ,జయరాం, మూడవత్ రెడ్డి ,బలరాం, గరిగే కిషన్, నిమ్మ శెట్టి ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

## వన్‌పల్లిలో మహిళ దారుణ హత్య

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలో ఒ మహిళను గుర్తుతెలియని వ్యక్తులు గొంతు కోసి అతికిరాతంగా హత్య చేశారు. స్థానికుల వివరాల ప్రకారం వన్ పల్లి గ్రామానికి చెందిన భక్తుల మల్లవ్వ (45) అనే మహిళ శుక్రవారం రాత్రి ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తుంది.గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి ఆమె గొంతుకోసి అతి కిరాతకంగా హతమార్చారు. శనివారం ఉదయం 8 గంటలకు స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలు సేకరిస్తున్నారు.

## గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన నేరెళ్ళ పాక్స్ వైస్ చైర్మన్ బొంగరం శ్రీనివాస్ రెడ్డి


**సూర్య తంగళ్లపల్లి**



నర్సింహులపల్లె గ్రామంలో గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించిన నెరెళ్ళ ప్యాక్స్ వైస్ చైర్మన్ బొంగరం శ్రీనివాస్ రెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు కావటి మల్లేశం,బొంగరం జనార్ధన్ రెడ్డి,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి గ్యారెంటీని అమలు చేస్తుందని శ్రీనివాస్ రెడ్డి, కావటి మల్లేశం యాదవ్ తెలిపారు.ప్రజా పాలనలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని పేర్కొన్న నేతలు.ఈ కార్యక్రమంలో లైన్మెన్ రమేష్ ,పర్షరాములు, గ్రామ శాఖ రెడ్డమల్ల నర్సయ్య, పాతూరి నర్సింహ రెడ్డి, ద్యాగ ఎల్లయ్య, బొంగరం లక్ష్మారెడ్డి, ఇట్టిరెడ్డి రాజిరెడ్డి, ద్యాగ పర్షరములు,బావండ్లపెల్లి తిరుపతి, రెడ్డిమల్ల చంద్రయ్య,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలు,రాస్తారోకాలా వల్ల నష్టపోయేది కార్మికులే

**సూర్య సిరిసిల్ల టౌన్**



ధర్నాలు రాస్తారోకోలా వల్ల నష్టపోయేది కార్మికులేనని, కార్మికులకు రావాల్సిన ప్రతి పైసా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేళ్ళ లక్ష్మీ నారాయణ,గోనె ఎల్లప్ప అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పాపాలను తమపై రుద్దుతున్నారని,ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని చెప్పినప్పటికీ బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామన్నడం హేయమైన చర్యని అన్నారు.ధర్నాలు రాస్తారోకల వల్ల నష్టపోయేది కార్మికులేనని అన్నారు.ఇప్పటికే బిఆర్ఎస్ వల్లే కార్మికులు,ఆసాములు, యజమానులు పూర్తిగా నష్టపోయారని అన్నారు.కార్మికులకు,యజమానులకు బిల్లులు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని,కార్మికులకు ఇబ్బంది కలగవద్దని ఆర్వీఎం ఆర్డర్లు ఇచ్చిందని,రానున్న రోజుల్లో కొత్త విధానంతో బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇస్తుందని అన్నారు. పద్మశాలీలను పూర్తిస్థాయిలో కేసీఆర్, కేటీఆర్ లే మోసం చేశారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కొక్కుల వెంకటేశం,బూట్ల నవీన్, తాటిపాముల దామోదర్,గుండ్లపల్లి గౌతం, వేముల దామోదర్,దుబాల వెంకటేశం,ద్వావన పల్లి రామకృష్ణ,వెల్ది రమేష్,గాజుల సాగర్,బీబీపేట కుమార్,బండారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శైవ క్షేత్రాలలో నేత్ర పర్వంగా శివపార్వతుల కళ్యాణం

**సూర్య సిరిసిల్ల టౌన్**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని పలు శైవ క్షేత్రాలు శివపార్వతుల కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. మహాశివ రాత్రి పర్వదినలను పురస్కరించుకొని రాత్రి పలు శివాలయాల్లో లింగోద్భావం కార్యక్రమం నిర్వహించగా,శనివారం రోజున శివపార్వతుల కళ్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలో అతి పురాతనమైన శ్రీ విశ్వనాథుల దేవాలయం,శివనగర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం వేద మూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో ఘనంగా నిర్వహించారు.భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు మహిళలు భారీగా తరలివచ్చి ఓడి బియ్యం సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ పడిగెల మానస రాజు


**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పురాతన శివాలయంలో మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి నవ్య దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ పడిగల మానస రాజు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్ గౌడ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాజన్న, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, మోర లక్ష్మీరాజ్యం, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామ గౌడ్,ఎంపీటీసీలు దుర్గాప్రసాద్ నరసయ్య, ఆంజనేయులు,ఆసాని జయశ్రీ,కొడం సంధ్యారాణి, ఆసాని లావణ్య, దేవాలయ పూజారులు దిడ్డి భాస్కర్, శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కదన బేరి పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో, 12వ తేదీ మంగళవారం కరీంనగర్ లో జరిగే కదనభేరి బహిరంగ సభ పోస్టర్ ను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనె బహిరంగ సభకు భారీగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజ భీంకర్ రాజన్న,పాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగ అభివృద్ధికి దిశానిర్దేశం కానున్న నేషనల్ కోఆపరేటివ్ డేటా బేస్ పోర్టల్

**- వివరాలు వెల్లడించిన స్టేట్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. ఎల్. ఎన్. టి. శ్రీనివాస్**

**12 సూర్య, కరీంనగర్**



కేంద్ర హోం మంత్రి, సహకార మంత్రి అమిత్ షా,నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్‌ను ప్రారంభించి, న్యూఢిల్లీలో 'నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్ 2023 ఎ రిపోర్ట్'ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ, సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భుటానీతో పాటు పలువురు ప్రముఖులు హాజరైయ్యారు.అమిత్ షా తన ప్రసంగంలో,భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా సహకార డేటాబేస్ ప్రారంభోత్సవం జరుగుతున్నందున, సహకార రంగం,దాని విస్తరణ, బలోపేతం కోసం చాలా ముఖ్యమైన కార్యక్రమంగా గుర్తించబడింది. 1960ల తర్వాత జాతీయ విధానంలో ప్రతి రాష్ట్రంలోని సహకార ఉద్యమాల మధ్య సమన్వయం అవసరమని భావించామని కేంద్ర సహకార మంత్రి పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని సహకార మంత్రిత్వ శాఖను స్థాపించి దానిని కార్యరూపం దాల్చారని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్లలో దేశంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) కంప్యూటరైజ్ అయ్యాయని, అన్ని రాష్ట్రాలు తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు ఉమ్మడి చట్టాలను ఆమోదించాయని ఆయన పేర్కొన్నారు.పిఏసిఎస్‌తో అనుబంధం కలిగి ఉండటానికి మేము 20కొత్త కార్యకలాపాలను ప్రవేశపెట్టామని, తద్వారా లాభాలను ఆర్జించడానికి వీలు కల్పిస్తామని అమిత్ షా చెప్పారు.పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ వల్ల వాటి అభివృద్ధికి అనేక అవకాశాలు అందుబాటులోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.2027నాటికి దేశంలోని ప్రతి గ్రామంలో పీఏసీఎస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్‌పై మూడు దశల్లో పనులు చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు.మోదీ ప్రభుత్వం ప్రారంభించిన సహకార సంఘాల విస్తరణ ప్రచారంలో ఈ డేటాబేస్ మార్గం సుగమం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరగాలి

**- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్**





**సూర్య, వీణవంక**

ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరగాలని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. శనివారం గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామాలలో లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సిఐఎస్ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సిఐఎస్ఎఫ్ సేవలు వినియోగించుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ సిఐ రవీందర్, వీణవంక ఎస్ఐ తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నృత్య కళాకారులకు సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం మహాశివరాత్రి వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంకు చెందిన ఒరేం విజయ్ కుమార్ హైదరాబాద్ లోని బేగంపేట్ లో అసిస్టెంట్ కమర్షియల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయన పుట్టిన ఊరు మీద మమకారంతో మహాశివరాత్రి సందర్భంగా వారి ఇద్దరి కూతుర్లతో శివాలయంలో నృత్య ప్రదర్శన చేయించారు. కాగా తన చిన్ననాటి మిత్రుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ నృత్యం చేసిన పిల్లల ఇద్దరినీ శాలువాతో ఘనంగా సత్కరించారు.

# మహా శివరాత్రి - మహా అన్నదానం

**సూర్య, వీణవంక**





శివనామ స్మరణతో పట్టణంతో పాటు గ్రామాల్లోని ఆలయాలు మార్మోగాయి. మహా శివరాత్రిని పురస్కరించుకొని శనివారం వీణవంక మండల కేంద్రంలో ఆలయ కమిటీ ఛైర్మన్ రామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నా ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, ప్రజలు సుమారు వెయ్యి మందికి పైగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో తమ యొక్క భాగస్వామ్యాన్ని అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధికారులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిసి కెమెరాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలి

**- ఎస్ ఐ స్వామి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



అన్ని గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలతో నేరాలు నియంత్రించవచ్చని బసంత్ నగర్ ఎస్ ఐ స్వామి అన్నారు. శనివారం పెద్దపల్లి మండలం లోని అందుగుల పల్లి, దేవునిపల్లి, రంగాపూర్, రాఘవ పూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ స్వామి మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనియా సంఘటన లు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అందుగులపల్లి గ్రామస్థులు ఎస్ ఐ స్వామిని గ్రామ నాయకులు శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కారే శ్రీనివాస్ యాదవ్, దొమ్మటి సది, దామా సది, కారే రాజ్ కుమార్, కారే రవి, ఇట్యాల అనిల్, కారే అనిల్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆర్ బి ఎస్ కే వేతనాలు సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోండి

**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో ఆర్.బి.ఎస్.కె ఉద్యోగులు**





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆర్.బి.ఎస్.కెలో విధులు నిర్వహిస్తున్న 17వేల మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను, , మూడు నెలలుగా అందని జీతాల సమస్య పరిష్కారం కోసం చొరవ తీసుకోవాలని రాష్ట్ర ఆర్బిఎస్ కె మెడికల్ ఆఫీసర్స్ అధ్యక్షుడు డాక్టర్ గుండా రవీందర్ , కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేసే సుమారు 17వేల మంది ఉద్యోగులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలల నుండి జీతాలు రావట్లేదని, ఏడు నెలల పిఆర్సి బకాయిలు అలాగానే ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రావడంలేదని, రాష్ట్ర ప్రభుత్వం దాటవేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించాలని మంత్రి కిషన్ రెడ్డిని ఆర్.బి.ఎస్.కె ప్రతినిధులు కోరారు.

లిఫలితాలు వెంటనే విడుదల చేయాలి -ఆయుష్ డాక్టర్ల సంఘం డిమాండ్‌లి ఆయుష్ డాక్టర్ల రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ఫలితాల ను వెంటనే విడుదల చేయాలని ఆయుష్ డాక్టర్ల సంఘం డిమాండ్ చేసింది.. ఆయుష్ వైద్యుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం 2022 జులై 5న జీవో నం.107 ద్వారా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని,2023 జులై 7న నోటిఫికేషన్ జారీ చేసిందని,. దరఖాస్తు తేదీలను కూడా 3 సార్లు పెంచి,. చివరిగా 2023 సెప్టెంబరు 30వరకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ఆ తర్వాత రాష్ట్రంలో ఎన్నికల కోడ్ రావడంతో.. ఈ ప్రక్రియ నిలిచిపోయిందని, తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి వివిధ శాఖల్లో పలు పోస్టుల్ని భర్తీ చేసినప్పటికీ ఆయుష్ విభాగంలో ఖాళీలు అలాగే ఉండిపోయాయన్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహను ఆయుష్ అభ్యర్థులు నాలుగైదు సార్లు కలిసి, సమస్యను విన్నవిస్తే ఫలితాల విడుదలపై ఆయనతో పాటు ఆయుష్ కమిషనర్ సానుకూలంగా స్పందించి.. మెడికల్ బోర్డు అధికారులకు స్వయంగా ఫోన్ చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారని తెలిపారు. బోర్డు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనన్నారు.. ముఖ్యంగా 10 వేల మంది ఆయుష్ నిరుద్యోగ డాక్టర్లు 9 నెలలుగా ఫలితాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారని ,వెంటనే ఫలితాలు విడుదల చేయాలని ఆయుష్ డాక్టర్ సంఘం డిమాండ్ చేసింది.

# కన్నుల పండువగా శివ పార్వతుల ఊరేగింపు

**సూర్య, వీణవంక**





వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం మహాశివరాత్రి వైభవంగా జరిగింది. కాగా శనివారం రాత్రి శివ పార్వతుల ఊరేగింపు ఆలయ చైర్మన్ రామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంచిర్యాల మను కళాబృందం వారు వైభవంగా ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా కళాబృందం వారు డిజే సౌండ్స్ తో చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ ఊరేగింపుకి భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల దీవెనలను అందుకున్నారు. అలాగే ఆలయ చైర్మన్ మండల ప్రజలకు, భక్తులకు, సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి సంస్థ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుంది

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుందని ఆర్జీ-3 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-3 %ఇ% అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ గనుల, విభాగాల మహిళ ఉద్యోగలకు శనివారం నాడు జీ.ఎం కార్యాలయ ప్రాంగణంలో వివిధ ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఇట్టి ఆటల పోటీలను పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో మహిళలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని, గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ నెల 11 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాలు లో నిర్వహించనున్న మహిళ దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై పి.ఎం లు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, డిప్యూటీ మేనేజర్(ఐ. టి ) ఆర్.రాజేశ్వరి, ఎస్టేట్స్ అధికారిని ఎస్.శ్యామల సేవా కో ఆర్డినేటర్ బీ.రాయమల్లు తో ఇతర మహిళలు పాల్గొన్నారు.

# కేసిఆర్ సభను జయప్రదం చేయండి

**- టిఆర్ఎస్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి**

**సూర్య, హుజురాబాద్:**



ఈనెల 12న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో మాజీ సీఎం కేసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కథన బేరి సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి అన్నారు. శనివారం అయన హుజురాబాద్ లో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మొట్టమొదటి భారీ బహిరంగ సభను కరీంనగర్ సెంటిమెంట్ గా భావించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించే కథనభేరి సభకు హుజురాబాద్ నియోజకవర్గం నుండి జిల్లా నలుమూలల నుంచి లక్షలాదిగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావాలని అన్నారు. ఆరు గ్యారెంటీల పథకం పేరుతో రాష్ట్ర ప్రజలను ప్రలోభాలకు గురిచేసి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడవ గ్యారంటీ అయిన కరువును కూడా వెంట తెచ్చిందని ఎద్దేవా చేశారు. 100 రోజులలో ఆరు గ్యారంటీ అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేతలు అధికారం చేపట్టి 95 రోజులు గడిచిన కనీసం మూడు పథకాలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేసి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణ వాణి, బాణీ వినిపించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజల కష్టనష్టాలను దేశవ్యాప్తంగా తెలియజేయాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఎక్కువ ఎంపీ సీట్లు గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శన.. జిజ్ఞాసకు నిదర్శనం

**- ఇంధన వనరుల వినియోగంపై అవగాహన. - అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లోని క్రీసెంట్ హైస్కూల్లో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన పలువురిని అలరించింది. శనివారం విద్యార్థులచే ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో తరిగిపోతున్న వనరులతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఉత్పత్తులు చేసుకోవచ్చని కొంతమంది విద్యార్థులు పరిశోధనలు చేసి ఆకట్టుకోగా... మరికొంత మంది విద్యార్థులు ఉన్న వనరులు వృథా కాకుండా పొదుపుగా ఎలా వాడుకోవాలి? అనే దానిని ప్రయోగాత్మకంగా చూపించి ప్రశంసలు పొందారు. మరికొంత మంది చిట్టి బుర్రలకు పదును పెట్టి రైతు లకు ఉపయోగవంతమైన యంత్రాలు రూపొందించి కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టడమే కాకుండా, మహిళల సేఫ్టీ కోసం బెలూన్, కాలుష్యంలేని పర్యావరణ పద్ధతులను కూడా ప్రదర్శిస్తుండటం గమనార్హం. ఈ ప్రదర్శనలో చంద్రయాన్ 3, రక్త పరీక్షల నమూనా, రోబో, మంకిరన్, లైపై, సేఫ్టీ అలారం,





గ్లోబల్ వార్మింగ్, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్, షుగర్ టెస్ట్, వ్యవసాయ రకాలు, సోలార్ పవర్, వాటర్ పంపు, ఆటోమేటిక్ పవర్ జనరేటర్, స్మార్ట్ సిటీ, ప్లాస్టిక్ నష్టాలు సేంద్రీయ వ్యవసాయ విధానం, పర్యావరణ పరిరక్షణ, గుండెపోటుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, జీర్ణక్రియ ప్రక్రియ, స్ప్రింక్లర్ ఇరిగేషన్, వర్షపు నీటితో వ్యవసాయం తదితర సుమారు వంద ప్రదర్శనలచే విద్యార్థులు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన కరస్పాండెంట్ సయ్యద్ వజహతుల్లా ఆయాజ్. మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్,ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల మక్కువ పై తల్లిదండ్రులు దృష్టి సారించి వారికి నచ్చిన రంగాల్లో రాణించడానికి ప్రోత్సహించాలన్నారు. మూఢ నమ్మకాలను విడనాడి, సైన్స్ పై దృష్టి సారించాలన్నారు. విజ్ఞానంతో పాటు చదువుపై దృష్టి సారించి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానంలో ఉండాలన్నారు. క్రీసెంట్ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన చాలా ఆకట్టుకుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ ,కరస్పాండెంట్ ఆయాజ్, ప్రిన్సిపాల్ నజీర్, ఉపాధ్యాయులు రాజవీరు, జాఫర్ పద్మజ, శరణ్య ,మమత, జోష్న, మోసిక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే గ్రామాల అభివృద్ధి

**- అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ రాజ్యం పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కునారం రూ 10 లక్షలు, ఐదు లక్షలతో ప్రహరీ గోడ, జాఫర్ ఖాన్ పెట్ రూ 5 లక్షలు, 25 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం, మంగపేట రూ 5 లక్షలు, వెన్నంపల్లి రూ 10 10 లక్షలతో గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ లో నిర్మాణం చేసిన సీసీ రోడ్లను ప్రారంభించి, నిర్మాణం చేపట్టే సిసి రోడ్లకు, గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని గ్రామల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుందని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతా




యన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగింటిని అమల్లోకి తెచ్చిందని మరో రెండు పథకాలను త్వరలోనే అమలు చేయడానికి ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసిందన్నారు.తన ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేసి అధిక మెజార్టీ అందించిన గ్రామస్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ను కార్యకర్తలు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్ పి టి సి వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, నాయకులు దొంకెన విజయ మొగిలి, ఓరుగంటి కొమురయ్య గౌడ్, ఎండి సజ్జు, మాదాసు సతీష్, పోచాల సదానందం, మంద వెంకన్న, పనాస మల్లయ్య,ఎండి కలిముద్దీన్, సాదనవేన కొమురయ్య, యాదగిరి శ్రీనివాస్, వెల్తురు రమేష్, కలవేన రమేష్, గీసరాజు, సబ్బని రాజమల్లు,గాజుల మోహన్, బిసగోని తిరుపతి, బియ్యాల చిన్న లింగయ్య, మూల సమ్మిరెడ్డి, అల్లం నరసయ్య, దండ నర్సింహారెడ్డి ,సయ్యద్ హబీబ్ హుస్సేన్ ,సంగ కొమురయ్య, గాండ్ల రాజేందర్, మ్యాడ గొంద సదానందం,మహిళలు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**- నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి: రాజోజి సాయిరామ్**

**సూర్య మల్లాపూర్**



యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్ళే పరిస్థితులు తొలిగి పోవాలని అర్హత కలిగి నిరుద్యోగులుగా వున్న యువతి, యువకులకు ఉద్యోగం కల్పించాలనే సదుద్దేశంతో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్. కల్వకుంట్ల సంజయ్ మెగా జాబ్ మేళా కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. కాగా ఈ నెల 11న మెట్‌పల్లి లోని వెంకట్ రెడ్డి గార్డెన్ లో ఉదయం 10గం. నుండి సాయంత్రం 4గం. వరకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించబడునని ఇందులో 50కి పైగా కంపెనీలలో.. 2000 వరకు ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అర్హతలు పీజి, డిగ్రీ, ఇంటర్, టెన్త్ పూర్తి చేసిన వారికి వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు కల్పించనున్నారు .ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన ప్రైవేట్ లెక్చరర్ రాజోజి సాయిరామ్ చారి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా వివిధ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న మెగా జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గ యువత భవిష్యత్తు తీర్చిదిద్దడానికి నాంది పలికిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమార్కులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో పలు వెంచర్లు అనుమతి లేకుండా వెలిశాయని, అక్రమ నిర్మాణాలు జరుగుతు న్నాయని, వెంటనే అక్రమా ర్కులపై చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ పాలకవర్గం అధికారులకు ఫిర్యాదు చేసి ముందుకు రావడం అభినందించదగ్గ విషయమని అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో రోడ్డుపై చిన్న టేలాలూ పెట్టుకుంటే తక్షణమే తొలిగించే మున్సిపల్ అధికారులు మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఎలాంటి టెండర్ లేకుండా సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న మున్సిపల్ అధికారులకు ఎందుకు కనిపించడం లేదని అన్నారు. మున్సిపల్ పాలకవర్గం, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టించాలని, లేనిపక్షంలో దశలవారీగా అక్రమ నిర్మాణాల పైన అక్రమ లే అవుట్ల పైన పోరాటం చేస్తామని అన్నారు.

## గౌడ సన్మాన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ఘనంగా సన్మానించడానికి ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం వేముల కుర్తి యమాగ్పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మాన సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ పట్టణంలోని వీక్ కన్వెన్షన్ హాల్లో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి గౌడ కుల బంధువులు పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. యమాపూర్ కార్మికుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు రమేష్, మోత్కూరి నారాయణ గౌడ్, బైరి శ్రీనివాస్ గౌడ్, సుంకం మురళి, బండి పుల్లా గౌడ్, చిన్న గంగారం, జిల్లా నారాయణ గౌడ్, జిల్లా గంగాధర్ గౌడ్, మోత్కూరి రాజేశం గౌడ్, సుంకే ఆనందం, వేముల కుర్తి గౌడ సంఘ అధ్యక్షులు కట్ట రాజా గౌడ్, గుడిసెల భూమన్న గౌడ్, సంఘ సభ్యులు కట్ట గంగారం గౌడ్, జిల్లా రమేష్ గౌడ్, గుడిసెల భూమేష్ గౌడ్, గుడిసెల రాజు గౌడ్, తోట రాజా గౌడ్, అల్లకొండ గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

## ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం మన సొంతం

**సూర్య, హుజురాబాద్**



వార్షిక పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ప్రణాళికబద్ధంగా చదివితే విజయం మన సొంతం అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్, టెట్రా హెడ్రాన్ పాఠశాలలలో ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా 9వ తరగతి, 10 తరగతి పిల్లలు తల్లిదండ్రులకు పిల్లలచే పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవరెడ్డి మాట్లాడుతూ పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలనీ, తల్లిదండ్రులు ఇన్ని రోజులు పడ్డ కష్టానికి ప్రతిఫలంగా మంచి మార్కులు సాధించాలని, వారినీ ఆనందింపచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పి, మంచి పౌరులుగా తయారు చేసేందుకు కృషి చేసిన పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, రిటైర్డ్ టీచర్ జయవర్ధన్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**టెట్రా హెడ్రాన్ పాఠశాలలో....**

హుజురాబాద్ పట్టణంలోని టెట్రా హెడ్రాన్ హైస్కూల్ లో ఫేర్ వెల్ డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నారాయణ రెడ్డి, రమణా రెడ్డి, రాజిరెడ్డి, కోరం సంజీవ రెడ్డి, సంపత్ రెడ్డి, సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ

**సూర్య- కోరుట్ల**



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 వారు నిర్వహిస్తున్న హంగర్ రిలీఫ్ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల వారి ఆధ్వర్యంలో వరుసగా 24 వ రోజు ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమం,సివిల్ హాస్పిటల్,కోరుట్ల వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సుమారు 145 మందికి అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. దీనికి లయన్ ఆడెపు మధు - కమల వీరి కుమారుడు ఆడెపు ఆశ్రిత్ పుట్టినరోజు సందర్భంగా, లయన్ మండలోజు రవీందర్ - పద్మ దంపతులు వీరి పెండ్లి రోజు సందర్భంగా దాతలుగా వ్యవహరించారు. వీరికి లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల పక్షాన అధ్యక్షులు వనపర్తి చంద్ర మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో క్లబ్ అధ్యక్షులు వనపర్తి చంద్ర మోహన్ మాట్లడుతూ ఎవరైనా సరే ఒకరోజు అల్పాహారం పంపిణీ కొరకు కేవలం 2000 రూపాయలు చెల్లిస్తే వారి పేరున ఆ రోజు అల్పాహారం పంపిణీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సుమారు 150 మందికి సేవ చేసే అవకాశం ఉందని, ఇట్టి అవకాశాన్ని వినియోగించు కోవడం వల్ల సేవ తో పాటు ఆత్మ సంతృప్తి కలుగుతుందని చెప్పడం జరిగింది. భవిషత్తు లో మధ్యాహ్న భోజనం కూడా అందించే ఏర్పాట్లు చేస్తున్నామని, ఎక్కువ మంది దాతలు ముందుకు వచ్చి ఇట్టి బృహత్ కార్యక్రమంలో పాలుపంచుకుని క్లబ్ ద్వారా మేము మరింత సేవలు అందించే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.